ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]
ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 38 ]
Total No. of Questions : 38 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 85-L**

**Code No. : 85-L**

**A**

**CCE RR**

Question Paper Serial No. **600**

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

# ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

# Subject : SOCIAL SCIENCE

**(తెలుగు మాధ్యమ / Telugu Medium)**

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

ದಿನಾಂಕ : 30. 06. 2022 ] [ Date : 30. 06. 2022

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 80 ] [ Max. Marks : 80

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
**ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

### *విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక లక్ష్యాత్మక మరియు విషయాత్మక 38 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

Tear here

**I.** ప్రతి అసంపూర్ణ వాక్యం / ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ జవాబులున్నాయి. అందులో ఒక్కటి మాత్రమే సరైన జవాబు. ఆ సరైన జవాబును ఎన్నుకొని, క్రమాక్షరంతో సంపూర్ణ జవాబును రాయండి : **8 × 1 = 8**

1. మొదటి ఆంగ్లో–మరాఠా యుద్ధం తర్వాత పేష్వా అయినవారు

   (A) నారాయణరావ్

   (B) రెండవ మాధవరావ్

   (C) నానా ఫడ్నవీస్

   (D) రఘునాథ రావ్

2. 'సంపద ప్రవాహ సిద్ధాంతం'ను వివరించినవారు

   (A) దాదాబాయి నౌరోజి

   (B) మహాత్మా గాంధీజీ

   (C) ఎ.ఓ. హ్యూం

   (D) బాలగంగాధర తిలక్

3. అలీన విధానాన్ని తన విదేశాంగ నీతిలో అలవరచుకొన్న దేశం

(A) అమెరికా

(B) రష్యా

(C) చైనా

(D) భారత దేశము

4. అణ్ణామలై అభయారణ్యాము వున్న రాష్ట్రం

(A) కర్నాటక

(B) కేరళ

(C) తమిళనాడు

(D) తెలంగాణ

5. ఒక ఏడాది కాలంలో దేశంలో ఉత్పత్తి చేసిన అన్ని సరకులు – సేవల మొత్తం విలువ

(A) తలసరి ఆదాయం

(B) అభివృద్ధి

(C) జాతీయాదాయం

(D) మానవ అభివృద్ధి సూచ్యాంకం

6. భారతదేశంలో వినియోగదారుని సంరక్షణా చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం

(A) 1962

(B) 1968

(C) 1976

(D) 1986

7. ఇది ఒక ప్రముఖ మహిళ ఉద్యమమైయింది

(A) మద్యపాన నిషేధ ఉద్యమం

(B) అస్పృశ్యతా ఆచరణ వ్యతిరేక ఉద్యమం

(C) కార్మికుల ఉద్యమం

(D) రైతుల ఉద్యమం

8. సంభావన రహితశ్రమకు ఒక ఉత్తమ ఉదాహరణం

(A) వీధి ప్రక్కల వ్యాపారం

(B) ఆత్మ సంతోషం కొరకు చిత్రంగీయుట

(C) కర్మాగారాలలో శ్రమ

(D) పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా శ్రమ

**II.** ఈ కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంతో జవాబు రాయండి : **8 × 1 = 8**

9. ప్రపంచ వినియోగదారుల ఉద్యమ చరిత్రలో మార్చి 15, 1962 ఎందుకు ఒక మహత్తర రోజు అయింది ?

10. ఉష్ణమండల ఆకురాల్చు అడవులను మాన్సూన్ అడవులు అని ఎందుకు పిలుస్తారు ?

11. చిప్కో ఉద్యమం ప్రముఖ పరిణామమేమి ?

12. వేసవికాలంలో భారతదేశ ఉష్ణోగ్రత ఎక్కువగుటకు కారణమేమి ?

13. సైన్య సహకార పద్ధతిని అమల్లోకి తెచ్చినవారు ఎవరు ?

14. రెండవ ఆంగ్లో–మైసూరు యుద్ధంను అంతమొందించిన ఒప్పందం ఏది ?

15. 1962 లో భారతదేశం మీద ఆక్రమమణ చేసిన సరిహద్దు దేశం ఏది ?

16. ''భారత దేశ నిజమైన అభివృద్ధి అనగా అది గ్రామాల అభివృద్ధి'' అని చెప్పినవారు ఎవరు ?

**III. ఈ కింది ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో జవాబు రాయండి : 8 × 2 = 16**

17. బక్సార్ యుద్ధ పరిణామాలను తెల్పండి.

18. 1961 లో పోర్చుగీసువారి నుండి గోవాను ఎలా విముక్తి చేయబడింది ?

19. భారతదేశ విదేశాంగ నీతి పై ప్రభావం చూపించు అంశాలేవి ?

*లేదా*

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఎదురైన ముఖ్య సమస్యలేవి ?

20. అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్ళలను పట్టీ చేయండి.

*లేదా*

ప్రముఖ పర్యావరణ ఉద్యమాలను పట్టి చేయండి.

21. భారతదేశ ప్రముఖ నైసర్గిక విభాగాలేవి ?

22. మట్టి కోతకు కారణాలేవి ?

23. ఆర్థిక అభివృద్ధి ఉద్దేశ్యాలను తెల్పండి.

24. బ్యాంకు ఖాతా రకాలేవి ?

**IV.** ఈ కింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి : **9 × 3 = 27**

25. ఆంగ్ల విద్య భారతీయుల మీద ఎట్లు ప్రబావం ఏర్పడింది ?

లేదా

సంగొళ్ళి రాయణ్ణ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎట్లు పోరాడినారు ?

26. ఆర్య సమాజం ఉద్దేశాలేవి ?

27. 1857 వ తిరుగుబాటు అనేక కారణాలవలన విఫలమైయింది. వివరించండి

28. రష్యాతో భారతదేశ సంబంధాలు వివరించండి.

29. స్వాతంత్ర్య భారతదేశం అస్పృశ్యతా నివారణకు తీసుకొన్న చర్యలేవి ?

30. పరిశ్రమల స్థానికీకరణం పైప్రభావం చూపించు అంశాలేవి ?

*లేదా*

ఒక దేశం అభివృద్ధిలో రవాణా ప్రాముఖ్యతను వివరించండి.

31. వరదలు వలన కలుగు పరిణామాలేవి ?

32. ఉత్పాదనాంగాలు ఒదిగించడంలో మార్పులు కలుగుటకు కారణాలేవి ?

*లేదా*

పంచాయతిరాజ్ వ్యవస్థ ప్రముఖ లక్షణాలేవి ?

33. బ్యాంకుల ప్రముఖ కార్యాలను తెల్పండి.

*లేదా*

పారిశ్రామిక రంగ గుణలక్షణాలను తెల్పండి.

**V.** ఈ కింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలలో జవాబు రాయండి : **4 × 4 = 16**

34. భారతదేశ జాతీయ పోరాటంలో సుభాష్‌చంద్ర బోస్ పాత్రను వివరించండి.

35. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో వివిధ బుడకట్టు (గిరిజన) తిరుగుబాట్లును వివరించండి.

*లేదా*

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అతివాదుల పాత్రను వివరించండి.

36. మహిళల హోదా ఉత్తమ పరచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి ?

37. భారతదేశంలో రూఢిలోవున్న వివిధ వ్యవసాయ విధానాలను పట్టీచేయండి.

**VI. 38.** భారతదేశ పటమును గీచి, దానిలో కింది వాటిని గుర్తించండి : **1 + 4 = 5**

a) $82\frac{1}{2}^{o}$ తూర్పు రేఖాంశం

b) నర్మదా నది

c) నవ మంగళూరు ఓడరేవు

d) భాక్రా–నంగల్ నదీలోయ పథకం

*అంధ విద్యార్థులకు మాత్రం ఈ పర్యాయ ప్రశ్న : (ప్రశ్న సంఖ్య* **38** *కు బదులుగా)*

వివిధోద్దేశ నదీలోయల పథకాల ప్రముఖ ఉద్దేశాలేవి ? **5**